# దండగర్ర గ్రూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో వడ్డి రఘురామ్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 20.** తాడేపల్లిగూడెం రూరల్ మండలం దండగర్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు గారు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలలో పాల్గొని రాములవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ఆ శ్రీరాములు వారి దయతో ఎల్లప్పుడూ ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొర్రెల శ్రీనివాస్, గుండెమోగుల బలుసులు, వింజమూరి శ్రీను, కలిశెట్టి తాతారావు మరియు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నానో టెక్నాలజీ పరిజ్ఞానంపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత పరిశోధనలు

చుంగ్-ఆంగ్ విశ్వ విద్యాలయం బ్రెయిన్ పూల్ సైంటిస్ట్, డాక్టర్ గంగరాజు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఫిబ్రవరి 20:** నానో టెక్నాలజీ పరిజ్ఞానంపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని దక్షిణ కొరియాలోని చుంగ్-ఆంగ్ విశ్వ విద్యాలయం బ్రెయిన్ పూల్ సైంటిస్ట్ డాక్టర్ గెడ్డా గంగరాజు తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్) లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ సింథసిస్ ఆఫ్ నానో మెటీరియల్స్ ఫర్ బయోమెడికల్ అండ్ ఎన్విరాన్మెంటల్ అప్లికేషన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వినోత్ కుమార్ రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ గంగరాజు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా సహజ వనరులను ఉపయోగించి నానో పదార్థాలను తయారు చేసే విధానాన్నే గ్రీన్ సింథసిస్ అంటారని తెలిపారు. ఈ గ్రీన్ సింథసిస్ ద్వారా తయారైన నానోకణాలు శరీరానికి పెద్దగా హాని కలిగించవని చెప్పారు. ఈ గ్రీన్ సింథసిస్ పద్ధతి పర్యావరణ పరిరక్షణతో పాటు సమర్థవంతమైన జీవవైద్య పరిష్కారాలను చూపించే భవిష్యత్తు సాంకేతికతగా గుర్తించబడుతుందని వివరించారు. కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వినోత్ కుమార్ రాజా మాట్లాడుతూ ఇటువంటి నిపుణుల కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నతికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ గంగరాజుని సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ కుల్దీప్ రాయ్, డాక్టర్ సుశాంత్ బెహరా తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర్ రావు కి నివాళి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 20.** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర్ రావు (88) గారి మరణం పట్ల ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ కొట్టు వెంకట్ (నాగు ) ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొల్లపూడిలోని తలశిల రఘురామ్ నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ గారి చిత్ర పటానికి కి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. చంద్రశేఖర్ రావు గారి మరణం రఘురామ్ కి కుటుంబానికి వ తీరని లోటు అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందజేయాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్



**ఏలూరు, ఫిబ్రవరి 20 పెన్ పవర్ :** స్థానిక వట్లూరులోని శుక్రవారం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహం -1 ను ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అకస్మిక తనిఖీలు చేశారు. గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రత, శానిటేషన్, భోజనం ఏలా ఉంటుందని తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రత్నప్రసాదు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం ఖచ్చితంగా అందించాలని, లోట్లపాట్లు జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు.
విద్యార్థులకు రావలసిన కాస్మోటిక్ చార్జీలు బకాయిలు, తదితర సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రతను మరింత మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందని, వసతి గృహంలోని విద్యార్థులను సొంత బిడ్డల్లాగా చూసుకుని, ఉన్నత చదువులకు వెళ్ళేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పి.రత్నరాజు, మూడవ పట్టణ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఏటిపల్లి పాఠశాలలో జడ్పీటీసీ తనిఖీ



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గంగవరం మండలం ఏటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన విధానం, హాజరు వివరాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి తదితర అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నిల్వ సదుపాయాలను కూడా సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన వాతావరణంలో విద్యాబోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని, పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని జడ్పీటీసీ బేబీరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపాలెంలో ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గంగవరం ఎస్సై వెంకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చిన్నంపాలెం గ్రామంలో ట్రాఫిక్ నియమాలు, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో ఎస్సై వెంకయ్య వివరించారు. హెల్మెట్ ధరించడం, వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండటం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. సైబర్ నేరాలపై కూడా ప్రజలను అప్రమత్తం చేస్తూ, అపరిచిత లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కేఎస్ ప్రభాకర్ రావు, గ్రామ పెద్దలు, మహిళ పోలీసు సిబ్బంది, గంగవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ సంబరం జి ఆర్ కె

✷ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 20 ;** జనసేన పార్టీ కి కొత్త నాయకత్వం బలాన్ని బలగాన్ని అందించే మహత్తర అవకాశం పార్టీ సభ్యత్వ నమోదు తో మనందరికీ కలుగుతుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో నమోదు సన్నద్ధతపై, పిఎసి చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. ప్రతి నియోజకవర్గము నుండి 75 నుండి వందమంది వరకు సాధకులు నియమించారు. అన్ని వర్గాల వారిని అన్ని రంగాల వారిని కలుపుకొని పార్టీకి దగ్గర చేసి గొప్ప అవకాశం అని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ క్షేత్రస్థాయి బలాన్ని మరోసారి సాటి చెబుదాం అని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలకు సభ్యత్వ పండుగలు సన్నదంగా భావిద్దామని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం కానున్న తరుణంలో పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ,జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జులులతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 12 -18 లక్షలు సభ్యత్వం నమోదు చేరిందని అన్నారు. నాయకులు,, కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## జగ్గంపాలెంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొరల సమన్వయంతో లోపలి గ్రామాల్లో వైద్యం అందుబాటులో లేని ప్రజల కోసం ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గంగవరం మండలంలో ఈ నెల మొత్తం ఎనిమిది గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21న కొత్తాడ, 23న మర్రిపాలెం, 26న ఆముదాలబండ, 28న కుసుమరాయి గ్రామాల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. జగ్గంపాలెంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ సర్పంచ్ రంగబాబు, గ్రామ పెద్దలు కారం రాధాకృష్ణ దొర, వెంకటలక్ష్మి, రాము, మధు, గోవిందరాజు, రాధాకృష్ణ, డాక్టర్ ప్రసాద్, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఎంఎల్‌హెచ్‌ఓ లిఖిత, ఏఎన్ఎం విశ్వమ్మ, ఆశ వర్కర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలో నాలుగు ఈ-ఆటోలు పంపిణీ

పారిశుధ్య సేవలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారం



**రంపచోడవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 20:** పోలవరం జిల్లాలో పారిశుధ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాలుగు ఈ-ఆటోలను పంపిణీ చేశారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కే. కోటేశ్వరావు చేతుల మీదుగా రంపచోడవరం, రేఖపల్లి, చింతూరు, రాజవొమ్మంగి గ్రామాలకు ఈ ఈ-ఆటోలు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కే. కోటేశ్వరావు మాట్లాడుతూ, గ్రామాలలో డోర్ టు డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ-ఆటోలు ఉపయోగపడతాయని తెలిపారు. పారిశుధ్య పరిరక్షణలో గ్రామ ప్రజల సహకారం కూడా అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. ప్రసాద్, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబు, సంబంధిత గ్రామాల సెక్రటరీలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం ని సందర్శించిన జిల్లా సమన్వయకర్త.

**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 20:--** భవిత కేంద్రం ద్వారా దివ్యాంగుల దివ్యాంగ చిన్నారులకు అందుతున్న సేవలను జిల్లా సహిత విద్య సమన్వయకర్త కనక బాబు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన భవిత సెంటర్లో జరుగుతున్నటువంటి యాక్టివిటీస్ ని పరిశీలించడం జరిగింది. అలాగే పిల్లలతో ఇంట్రాక్ట్ అయ్యి వారి యొక్క పురోగతిని తెలుసుకోవడం జరిగింది. అలాగే రికార్డులన్నీ వెరిఫై చేయడం జరిగింది. ఫిజియోథెరపీ వివరాలు అడగడం జరిగింది. మండలంలో అందరికీ ఫిజియోథెరపీ సేవలు అందుతున్నాయి లేదని అడగడం జరిగింది. అలాగే మండలంలో చదువుతున్న సి డబ్ల్యూ ఎస్ అన్ పిల్లలకి అలవెన్స్ అందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరిగిందని భవిత సెంటర్లో అందుతున్న సేవలను ఆయన సంతృప్తి పడినట్లు భవిత కేంద్ర టీచర్ ఎస్తేరు రాణి తెలిపారు.

## కొత్తపల్లి గ్రామంలోపల్లెనిద్ర ఎస్పై పవన్ కుమార్





**గోకవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 20 :--**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్తర్వులు ప్రకారం గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామం లో నార్త్ జోన్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, గోకవరం సబ్ ఇన్స్పెక్టర్ , ఆధ్వర్యంలో పల్లెనిద్ర లో భాగంగా కొత్తపల్లి గ్రామ ప్రజల తో కలిసి అయి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని వాటి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామలో గల ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, యువత గంజాయి వంటి చెడు వ్యాసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ లో గ్రామ ప్రజలు భాగం కావాలని పలు సూచనలు చేసి, సైబర్ క్రైమ్ వంటి నేరాలపై అవగాహన కల్పించి అనంతరం నార్త్ జోన్ డి.ఎస్.పి
వై. శ్రీకాంత్ , కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి , గోకవరం ఎస్సైపవన్ కుమార్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ సభ్యులు, యువకులతో కలిసి గ్రామం లో గస్తీ నిర్వహించారు.

## మద్యం షాపుల వల్ల మహిళలు ఆడ పిల్లలు భయాందోళన గురవుతున్నారు.

- ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏం నిబంధనల ప్రకారం షాపులు ఇచ్చారు.
- వాటిని తొలగించండి ఆడవాళ్లకు రక్షణ కల్పించండి.
- ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందించిన గోకవరం వాసులు.



**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 20:--** గోకవరం ఆర్టీసీ డిపోను ఆనుకుని ఆగ్నేయ దిశగా ప్రధాన రహదారిపై ఉన్న రెండు మద్యం షాపులు వల్ల మహిళలు, కళాశాల విద్యార్థినులు అటుగా వెళ్లేందుకు భయ భ్రాంతులకు గురవుతున్నారంటూ, జనావాసాల్లో మద్యం షాపులు వద్దంటూ కోరుకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీ కి గోకవరం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రద్దీప్రాంతాలు గుడి బడి జనావాసాలు తిరిగే తదితర ప్రదేశాల్లో మద్యం షాపులు ఉండకూడదని ప్రభుత్వ నిబంధన పక్కాగా ఉన్న గోకవరంలోని మద్యం షాప్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని, అనునిత్యం ఈ రెండు షాపుల దగ్గర నుండి వందలాది మహిళలు విద్యార్థులు కళాశాలలకు వివిధ వృత్తుల నిమిత్తం వస్తువు పోతూ ఉంటారని ఇలాంటి మహిళలు అత్యధికముగా తిరిగే ప్రాంతాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేయడం వెనక ఎక్సేంజ్ అధికారులు ఏమి చేస్తున్నారు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణం తిని పై చర్యలు తీసుకుని ఇక్కడి నుండి షాపులు తొలగించాలని వారు కోరారు.

## పోడుభూములకు నష్టం పరిహారం ఇవ్వాలి.

- అర్హులైన నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీ,ఇవ్వాలి.




**వి.ఆర్.పురం** పెన్.పవర్.పిబ్రవరి.20మండలంలోని కొల్లూరు,గొందూరు,కొండెపూడి,పోచారం, ఇపూరు,కొతారిగొమ్ము,ములకపల్లి,ఇస్సునూరు,జీడిగుప్ప, కల్తూనూరు,చొక్కనపల్లి,కొత్తూరు,ముంపునకు గురైవుతు న్నకొండరెడ్డి,గ్రామాలలో పోలవరం నిర్వాతులు సమస్య లు తెలుసుకొనేందుకు ఆదివాసి కొండరెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి,గ్రామాలలో నివసిస్తున్న నిర్వా తులతో మాట్లాడారు.కొండరెడ్ల గ్రామాలలో సాగుచేసుకొనే పోడుభూములకు నష్టం పరిహారం ఇవ్వకుండా అర్హులైన నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ,ఇవ్వకుండా సం బందిత అధికారులు జాప్యం చేస్తున్నారని,చింతూరు ఐ. టి.డి.ఏ.కార్యాలయాలు చుట్టూ,సంబంధిత అధికారులు చుట్టూ ఎన్నిసార్లు,తిరగాలని,ఆదివాసి కొండరెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి,ఆరోపించారు.ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి నిర్వాతుల ను అన్ని విదాలుగా ఆదుకోవాలని,నిర్వాతులు కోరుతు న్నారు.


## షెడ్యూల్ లేకుండా గోకవరంలో ప్రారంభమైన ఉపాధి సోషల్ ఆడిట్...

**వాస్తవాలు వెలికి తీస్తారా.... రహస్య దర్యాప్తులు....?????**

**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 20 :--** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ సోషల్ ఆడిట్ ప్రక్రియ ప్రారంభ మైంది గత నాలుగు రోజులుగా గోకవరం మండలం లోని వివిధ గ్రామాలలో సిబ్బంది పర్యటిస్తూ సామాజిక తనిఖీ చేపట్టారు. కాగా సామాజిక తనిఖీ అనేది ఒక షెడ్యూల్ ప్రకటించి సంబంధిత తేదీలలో ఆయా గ్రామాలలో ఉపాధిహామీ కూలీలు అందుబాటు లో ఉండే విధంగా టాంటాం వేయించి తనిఖీ చేపడతారు అలాంటి సామాజిక తనిఖీని తూతూ మంత్రంగా రహస్యంగా గోకవరంలో ప్రారంభం అవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోకవరం మండలంలోని 14 గ్రామ పంచాయతీలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో చేపట్టిన వివిధ పనులపై ప్రతి సంవత్సరం సామాజిక తనిఖీ నిర్వహణ జరుగుతూ ఉంటుంది దీనిలో భాగంగా చేపట్టిన ఈ సామాజిక తనికి కనీసం షెడ్యూల్ కూడా ప్రకటించకపోవడం పలు అనుమానాలకు కల్పిస్తుందని అంతేకాకుండా ఇలా షెడ్యూల్ కూడా ప్రకటించకుండా రహస్య దర్యాప్తు చేయడం పట్ల వాస్తవాలు బయటకు వస్తాయా లేక రాకుండా మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఈ విషయంపై సంబంధిత అధికారులు కూడా మౌనంగా ఉండడం పట్ల అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సామాజిక తనిఖీ షెడ్యూల్ ప్రకటించి అందరి సమక్షంలో





సామాజిక తనిఖీ నిర్వహిస్తూ వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరుతున్నారు.



## గోకవరం వైన్ షాపుల అక్రమాలపై కాకినాడ డీసీ కి ఫిర్యాదు..!!!



**గోకవరం పెన్ పవర్ 20:--**ఇటీవల గోకవరం లోని ఒక మద్యం షాపులో జరుగుతున్న అదనపు అక్రమ దోపిడీని వెలుగులోకి తీసుకువస్తూ పలు సామాజిక మాధ్యమాలు పత్రికలద్వారా బయటకు రావడం దీనికి సంబంధించి కోరుకొండ సి ఐ సక్రమంగా స్పందించడం లేదంటూ సంబంధిత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ కాకినాడ వారికి లిఖిత పూర్వంగా ఫిర్యాదు చేసినట్టు సమాచారం.ఫిర్యాదు పై సక్రమంగా స్పందించి చర్యలు చేపట్టకపోతే సంబంధిత శాఖ మంత్రి మరియు కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళానున్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గత వారం రోజుల క్రితం ఒక వ్యక్తి వివిధ రకాల సంబంధించి కొనుగోలు చేసిన వాటిలో రాయల్ స్టగ్ ఆఫ్ -440/- రూ..కె ఎఫ్ ఆల్ట్రా - 220/- రూ..వాటర్ రెండు బాటిల్స్ 40 /- రూ.. వాటర్ 3 గ్లాసులు 10/- రూ చొప్పున =710 /- రూ కాగా 760 /- రూ తీసుకున్నడం జరిగింది ఎందుకని ప్రశ్నిస్తే మొత్తం సరుకు ఇక్కడ వదిలేసి బయటికి పోనిలెంటు బుక్స్ గా సమాధానం చెప్పడం కూడా జరిగిందని సంబంధిత బాధితులు ఆరోపించాడు ఈ మనీ బదిలీ అంతా కూడా ఆన్లైన్ పేమెంట్ జరగడం కూడా దీని అక్రమాలను బయట పెట్టడానికి నిదర్శనం మిగిలిందని సంబంధిత బాధితుడు ఉంటున్నాడు.
ఇలాంటి అక్రమాలపై సమాచారం ఇచ్చిన సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పందించకపోవడం తో కాకినాడ లోని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితులు అంటున్నారు.

## కార్పొరేట్, పారిశ్రామిక వర్గాలకే కేంద్ర బడ్జెట్ కేటాయింపులు

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,పిబ్రవరి 20:**ప్రజాస్వామ్య దేశంలో కుల మత, ప్రాంత, లింగ, పేద, ధనిక భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన హక్కులు. సామాజిక న్యాయం జరగాలని, రాజ్యాంగ పాలన చేస్తామని ప్రమాణం చేసిన పాలకులు ఓట్ల రాజకీయం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు.
శుక్రవారం స్థానిక గోకవరం బస్ స్టాండ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ తూర్పు గోదావరి జిల్లా సమితి ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సంపద పంపిణీ లో సామాజిక న్యాయం జరగాలని కోరుతూ పార్టీ శ్రేణులు,ఎస్సీ సంఘాలు ప్రతిజ్ఞ చేశాయి. తొలుత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహనాకి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేడు పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయిన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ సంస్థలపై పాలకులు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శించారు దేశంలో నేటికీ కుల, మత, లింగ వివక్షలు కొనసాగుతున్నాయిని , సామాజిక , ఆర్థిక న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలని మధు అన్నారు. మోదీ పాలనలోనే కార్పొరేట్ పన్ను 35 శాతం నుండి 22 శాతానికి తగ్గించారని సంపద పన్ను, వారసత్వ పన్ను చట్టాలను రద్దు చేశారని, కార్పొరేట్లకు 20 లక్షల కోట్ల రుణమాఫీలు, రాయితీలు ఇచ్చారని విమర్శించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు మాట్లాడుతూ మోదీ వికసిత్ భారత్‌లో పేదలు లేరని పేదల ఉపాధి హక్కును, సంక్షేమ పథకాలను కత్తిరించారని, గ్రామీణ పేదలకు తోడ్పాటు ఇచ్చే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్నత విద్యాలయాలలో ఐదేళ్లుగా కుల వివక్ష 118 శాతానికి పెరిగిపోయిందని అధికారికం ప్రకారం 1100కుపైగా కుల వివక్ష కేసులు నమోదయ్యాయిని అనధికారికంగా ఐదు రెట్లు ఉండొచ్చునన్నారు . సుప్రీంకోర్టు ఆదేశాలతో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఉన్నత విద్యలో సమానత్వం మార్గదర్శకాలను ఆరెస్సెస్, బీజేపీ శక్తులు ఆటంకాలు స ష్టిస్తూ రాజ్యాంగ విరుద్ధ చర్యలకు దిగుతున్నాయిని రాంబాబు ఆరోపించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జ్యోతి రాజు, పి లావణ్య పి త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, జట్ల సంఘం సభ్యులు నల్ల రామారావు, పి దేముడు బాబు, వెంకటరావు అప్పలనాయుడు, బాలకృష్ణ, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ, కాకి శారద, పోలమ్మ బంగారు గిరి, కె రామకృష్ణ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టి నాగేశ్వరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థుల ప్రతిజ్ఞ



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** మండలంలోని నీలవరం అంగన్వాడీ కేంద్రంలో 100 రోజుల బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం భాగంగా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం సీడీపీవో వి. సుచరిత ఆదిలక్ష్మి గ్రామస్థులతో కలిసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల్య వివాహాలు చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్యగా పేర్కొన్నారు. బాల్య వివాహాల వలన బాలికలు విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందని, తద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు ఆటంకం కలుగుతుందని వివరించారు. అలాగే చిన్న వయస్సులో వివాహం వల్ల ఆరోగ్య సమస్యలు, గర్భధారణ సమయంలో వచ్చే ప్రమాదాలు, తల్లి-శిశు మరణాల ముప్పు పెరుగుతాయని తెలియజేశారు.సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రతి కుటుంబం బాధ్యతతో వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొని బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## రైతు భరోసా కేంద్రాలలో మద్దతు ధరకు శనగలు కొనుగోళ్లు



- రబీ సీజన్లో మద్దతు ధర రూ.5,875
- జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్
- దేవరపు ప్రతాప్

**,రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఏ.పి. మార్క్ ఫెడ్ ద్వారా తూర్పు గోదావరి జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో రైతులు పండించిన శనగలను కనీస మద్దతు ధర క్వింటా ఒక్కింటికి రూ.5,875/- చొప్పున కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకుంటామని
జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్
దేవరపు ప్రతాప్ తెలిపారు.
జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశమై, జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల లో శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులు తీసుకువచ్చిన పంట శాంపిల్స్‌ను నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ-క్రాప్‌లో నమోదు అయిన రైతులకు మాత్రమే రిజిస్ట్రేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు తమ శనగ పంట శాంపిల్స్‌ను సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, నాణ్యత పరీక్ష అనంతరం తమ పేర్లను నమోదు చేసుకొని, ప్రభుత్వ నిర్ధారిత మద్దతు ధరను పొందవలసిందిగా కోరారు.
వివరముల కొరకు రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాలనుసంప్రదిం చవలసినదిగా తెలియజేసారు. జిల్లా రైతులందరూ 20 తేదీ నుండి తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా కోరారు.

